# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 16-05-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-05-16 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-05-17 | 2023-05-18 | 2023-05-19 | 2023-05-20 | 2023-05-21 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 38.6 | 38.3 | 38.4 | 38.0 | 37.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 27.0 | 26.8 | 26.6 | 26.3 | 26.9 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 62 | 63 | 65 | 69 | 72 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 40 | 38 | 42 | 39 | 44 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8 | 6 | 5 | 8 | 10 |
| గాలి దిశ (డిగ్రీ) | 220 | 180 | 160 | 190 | 200 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 2 | 3 | 2 | 1 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 37-39 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 26-27 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వరిలో కాండం కుళ్ళు ఆశించే అవకాశం వుంది. నివారణకు టిల్ట్ @ 1 మి.లీ./లీ. (లేక) టెబుకోనజోల్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం జిల్లాలో వరి నారు మడులు వేసుకునే రైతులు సరైన రకాలను ఎన్నుకొని కిలో విత్తనానికి 3 గ్రా. కార్బెండిజమ్ చొ.న. కలిపి విత్తనశుద్ధి చేసుకొని విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • నీటిపారుదల కింద వేరుశనగ విత్తే రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేపట్టాలి. రసంపీల్చే పురుగులను నియంత్రించడానికి విత్తనాన్ని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. @ 2 మి.లీ.+4 మి.లీ. నీటికి కలిపి ఒక కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధిచేయాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా.(లేక) రైనాక్సిపైర్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మల్లె | ప్రస్తుత వాతావరణం మల్లెలలో నల్లి మరియు ఎర్ర నల్లి ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణగా డైకోఫాల్ 3 మి.లీ. (లేక) ప్రాపార్ జైట్ 1 మి.లీ. / లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • మార్కెట్లో అధిక ధర పలికే రకాలలో కాయలకు సంచులు కట్టడం ద్వారా పండు ఈగ, తెంక పురుగు మరియు అధిక ఉష్ణోగ్రతల నుంచి కాపాడటమే కాక కాయలు మంచి రంగు తేరుటకు అవకాశం వుంది. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పిందె రాలుట అధికంగా ఉన్నట్లయితే నివారణగా ప్లానోఫిక్స్ 1 మి.లీ./ 4.5 లీ. నీటికి చొ.న కలిపి మొగ్గ మరియు పూతపై పిచికారి చేసుకోవాలి. |
| వాటర్ మెలోన్ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు దోస మరియు పుచ్చ పంటలలో తామర పురుగులు ఆశించి వైరస్ తెగుళ్ళు వ్యాపింపజేసే అవకాశం వుంది. తామర పురుగుల నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |